## నూర్‌బాష ప్రతిభాప్రోత్సాహక కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కి ఆహ్వానం



**కావలిరూరల్, మే26 ప్రభాతవార్త :** నూర్‌బాష ప్రతిభాప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం సందర్భంగా ఈ నెల 31వ తేది నెల్లూరు టౌన్‌హాల్‌నందు జరుగు కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని సోమవారం ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూర్‌బాష సంఘం అధ్యక్షులు షేక్.సలీమ్ మాట్లాడారు. కావలి డివిజన్‌లోని నూర్‌బాష సోదరసోదరీమణులు ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలెనని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరు అవుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాష సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్.మహబూబ్‌బాష, ప్రధానకార్యదర్శి మీరాసాహెబ్, కావలి మండల అధ్యక్షులు షేక్.ఖలీల్, మీడియా ప్రతినిధి షేక్.షానవాజ్, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్.గౌస్‌బాష, నూర్‌బాష సంఘం నాయకులు షేక్.మస్తాన్, టిడిపి నాయకులు షేక్.హజరత్, ఎంప్లాయ్ అధ్యక్షులు షేక్.ఖాజావలి, యూత్ నాయకులు షేక్.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జెండాదిబ్బ అభివృద్ధికి సహకరించిన ఇమామ్‌కు స్వాగతం



**సంగం మే 26 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో సయ్యద్ ఇమామ్ అనే వ్యక్తి ఇతర దేశాలకు వెళ్లాడు. ఆయన జెండాదిబ్బకు ఎన్‌ఆర్‌ఐ గా రావడంతో స్నేహితులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.జెండాదిబ్బ యూత్ కేకు కటింగ్ చేశారు. గతంలో జెండాదిబ్బ గ్రామంలో తన సొంత నిధులతో వీధిలైట్లు,కుళాయిలు, గుంటలకు మట్టి, ఆర్థికంగా పేదవారికి సహాయం చేయడంలో ఇమామ్ ముందుదేవారని స్నేహితులు తెలిపారు. ఆయన మరలా జెండాదిబ్బ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పెంచలయ్య, తాళ్లూరు కిషోర్, సయ్యద్ సనావుల్లా, సుధాకర్, నాగేంద్ర, ఏడుకొండలు, బాబి,నాయబ్, తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

## వైవి గ్రీష్మను సత్కరించిన ఘనంగా బి.సి.ఇ.ఎఫ్



**కావలిరూరల్, మే26 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో బి.సి.ఇ.ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వైవి గ్రీష్మను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 435 మార్కులతో అత్యంత ప్రతిభ కనపర్చిన సందర్భంగా గ్రీష్మను కావలి పట్టణంలోని వారి స్వగృహంనందు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా స్వీట్స్ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బి.సి.ఇ.ఎఫ్ జిల్లా నాయకులు వి.మాధవ, కావలి డివిజన్ కన్వీనర్ టి.నరసింహారావులు మాట్లాడారు. విద్యార్థిని గ్రీష్మకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియచేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో ఇష్టపడి చదివి 2026 నీట్‌లో అత్యుత్తమ ర్యాంకును సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఇ.ఎఫ్ ప్రాంతీయ నాయకులు పి.చెన్నకృష్ణయ్య, వై.రమణయ్య, ఎస్‌కె.చాంద్‌బాష, వైవి రమణయ్య, ఎం.రామయ్య, తదితరులు పాల్గొని గ్రీష్మను అభినందించారు.

## బ్రాహ్మణ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



**కావలి, మే26 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శంకరమఠంలో సనాతనధర్మ పరిరక్షణసంస్థ యు.కె ఒంగోలువారి సౌజన్యంతో సోమవారం 12మంది బ్రాహ్మణ విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్‌లు పంపిణి చేశారు. కావలి బ్రాహ్మణ మహాసంఘం ఆధ్వర్యంలో ఈ పుస్తకాలను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పివియస్ ప్రసాద్, ప్రధానకార్యదర్శి టి.శ్రీనివాసులు, శంకరమఠం ఉపాధ్యక్షులు టివియంయన్ ప్రకాశరావు, బ్రాహ్మణసంఘం మహిళా కార్యదర్శి బిట్రగుంట మీనాబాలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించుకునేందుకు శంకరమఠం అధ్యక్షులు కసవరాజు శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు టి.రామచంద్రయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ఎమ్మెల్యే



**కందుకూరు, మే26, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్డులో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నివాసంలో ఆదివారం రాత్రి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కే.పార్థసారథిని చీరాల శాసనసభ్యులు మద్దులూరి కొండయ్యతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాదెళ్ల వెంకటరమణయ్య, మాదాల మాల్యాద్రి, ముప్పవరపు వేణు, ఇతర నేతలు పాల్గొన్నారు.

## ప్రయాణికుడిపై ప్రైవేట్ ట్రావెల్‌బస్ క్లీనర్ దాడి ప్రయాణికుడికి గాయాలు... పోలీసుల రంగప్రవేశం

**కావలి, మే26 ప్రభాతవార్త :** ప్రయాణికుడిపై ప్రైవేటు ట్రావెల్‌బస్ క్లీనర్ దాడిచేయడంతో ప్రయాణికుడికి తీవ్రగాయాలయ్యాయి. ప్రయాణికుడికి, క్లీనర్‌కు మధ్య జరిగిన వివాదంలో ప్రయాణికులు బస్సు కదలకుండా ఆందోళనకు దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. బస్సు క్లీనర్ గణేష్‌ను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కావలి ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా బాపట్ల నుంచి బెంగుళూరుకు వెళుతున్న ప్రైవేట్‌ట్రావెల్స్ బస్ ప్రయాణికుల కోసం ఆదివారం రాత్రి ఆగింది. జలదంకి మండలం ఆదిరెడ్డిపాలెంకు చెందిన నేలపాటి రమేష్ తన భార్య, పిల్లలతో బెంగుళూరుకు వెళ్లేందుకు ఈ ట్రావెల్ బస్సువద్దకు వచ్చారు. లగేజ్ పెట్టేందుకు వెళ్లిన ప్రయాణికుడు రమేష్‌పై క్లీనర్ దాడికి దిగడంతో తలకు గాయాలయ్యాయి. దీంతో క్లీనర్ అక్కడినుంచి పరారయ్యాడు. ప్రయాణికుడు రమేష్, ఆయన భార్య, పిల్లలు బస్సు కదలనీయకుండా ఆందోళనకు దిగారు. దీంతో కావలి టూటౌన్ ఎస్ఐ గౌస్‌బాష, పోలీసుసిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ప్రైవేట్‌ట్రావెల్స్ బస్సులవద్ద ఇలాంటి సంఘటను తరచుగా జరగడంతో ప్రయాణికులు భయకంపితులవుతున్నారు. ప్రైవేట్‌ట్రావెల్ బస్సు నిర్వాహకులు ప్రయాణికుల పట్ల మర్యాదలు పాటించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరెస్ట్ అక్రమం కూటమి ప్రభుత్వ వేధింపులు అత్యంత దారుణం



**కావలి, మే26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినసాటి నుంచి ప్రతిపక్షంపై వేధింపులే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని, తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్ట్‌చేయడం కూటమి ప్రభుత్వ వేధింపులకు పరాకాష్ట అని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన సోమవారం మాట్లాడారు. అక్రమకేసులో అరెస్ట్‌చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బలమైన ప్రజానాయకులను లక్ష్యంగా చేసుకుని "రెడ్‌బుక్ రాజ్యం"లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన వ్యూహాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు. రుస్తుం మైన్స్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని, మైనింగ్‌శాఖ జాయింట్ ఇన్స్‌పెక్షన్‌లో తేలిందని తెలిపారు. అయినా, కక్షపూరితంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఈ కేసులో తప్పుడు సెక్షన్స్ జోడించి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. రెడ్‌బుక్ పాలనలో ప్రశ్నించే గొంతులను ఇలా అరెస్టులతో నొక్కేయాలని చూస్తున్నారన్నారు. ఎన్నికేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటాం.. భయపడేది లేదని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరికలు చేశారు.

## మిస్సింగ్ అయిన ఉపాధ్యాయుడు మృతి

**బుచ్చి మే 26 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం కి చెందిన పిఇటి ఉపాధ్యాయుడు హరిప్రసాద్ (40) కనిపించడం లేదంటు కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దగదర్తి మండలం రామలింగాపురం జడ్‌పి హైస్కూల్‌లో పిఇటి మాష్టర్‌గా హరిప్రసాద్ విధులు నిర్వహిస్తుండే వాడు. ఆరోగ్యం సరిగా లేక ఆదివారం రాత్రి నుండి కనబడడం లేదని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.అయితే సోమవారం కనిగిరి రిజర్వాయర్ వద్ద అతని బైకును కుటుంబ సభ్యులు గుర్తించారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సంగం మండలం అరవపాళెం వద్ద హరిప్రసాద్ మృతదేహం సదరన్ చానల్‌లో కొట్టుకొని రావడం గమనించి స్దానికులు పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలిసి కుటుంబసభ్యులు, ఉపాధ్యాయ లోకం శోక సముద్రంలో మునిగిపోయారు.

## కావలి ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే



**కావలి, మే26 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య) మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటిని ఆయన కలిశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే కడపలోని మహానాడు కార్యక్రమానికి వెళుతూ కావలి ఎమ్మెల్యేను కలిశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కొద్దిసేపు ఇద్దరు ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు ఆధ్వర్యంలో వైశ్యనేతలు కుదవసంఘం అధ్యక్షుడు కోట రమేష్, ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి సురేష్, మంచిగంటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీకి రహదారి కల్పించండి



**సీతారామపురం మే 26 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీకి రహదారి కల్పించాలని కోరుతు సింగారెడ్డిపల్లి ఎస్‌సి కాలనీ వాసులు ఎంపిడిఒ బాస్కర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గతంలో ఎస్‌సి కాలనీకి మట్టి రహదిరి ఉండేదని ప్రస్తుతం ఆ రహదారిపై సిమెంట్ రోడ్డు మంజూరు అయినట్లు తెలిపారని అన్నారు. అదే గ్రామానికి చెందిన ఒ వ్యక్తి ఆ రహదారిని ఆక్రమించి మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో సిమెంట్ రోడ్డు పనులు ఆగిపోయాయని తద్వారా తమ కాలనీకి ఆరహదారి గుండా రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అందు వల్ల సంబందిత అధికారులు పూర్తి స్దాయిలో విచారణ జరిపి ఎస్‌సి కాలనీ వాసులకు రహదారిని కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు రాజేశ్వరి



**కొడవలూరు, మే 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో విద్యార్థులకు ధ్యానం అవగాహన కార్యక్రమం గ్రంథాలయ లైబ్రేరియన్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు భాష గొప్పతనం అని మహనీయులు శ్రీకృష్ణదేవరాయులు మాతృభాషకు చదవడం రాయడం ఆదర్శం ఆయన ఆలోచనలతో స్ఫూర్తిదాయంతో అందరూ జ్ఞానోదయం పొం దాలని ఆమె తెలియజేశారు. అనంతరం డ్రాయింగ్, వ్యాసరచన, మ్యూజికల్, అంతాక్షరి, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వచ్చే నెల ఆరవ తేదీన అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## జాన్ వెస్లీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



**కందుకూరు, మే26, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటిపర్తి జాన్ వెస్లీ గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటి దగ్గరే ఉంటున్నాడు. విషయాన్ని తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహఖ కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం బద్దిపూడి గ్రామంలోని జాన్ వెస్లీ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాన్ వెస్లి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అధైర్య పడవద్దని శివరాం భరోసా ఇచ్చారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చేజర్ల వెంకట్రామిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర, ఆలూరి ఆనంద్, కోఆపరేటీవ్ ఫిషర్ మ్యాన్ సొసైటీ అధ్యక్షులు కుడుముల మోషే, కుడుముల శ్యాంసన్ తదితరులు ఉన్నారు.

## కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**కందుకూరు, మే 26, ప్రభాతవార్త :** ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వైసీపీ వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది అప్రజాస్వామికమని మాజీ శాసనసభ్యులు వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఒక ప్రకటనలో సోమవారం ఆరోపించారు. మైనింగ్ విషయంలో కాకాని గోవర్ధన్‌రెడ్డికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎలాంటి సంబంధం లేదని, ఎవరో ఇచ్చిన అబద్దపు వాంగ్మూలం ఆధారంగా కాకానిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రుస్తుం మైన్స్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్స్‌పెక్షన్ లో తేలిందని, అయినా కక్షపూరితంగా ఈ కేసులో తప్పుడు సెక్షన్లు జోడించి అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలులలో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్‌సీపీని టార్గెట్ చేశారని సూపర్ సిక్స్ పథకాల ఊసే లేదు, కానీ వైసీపీ వారిని జైలు పాలు చేస్తున్నారని విమర్శించారు. ఇంత దారుణమైన పాలన ఎన్నడూ చూడలేదు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదని కక్ష సాధింపులు, వేదింపులు, దాడులు, దౌర్జన్యాలతో ఏడాది కాలం గడిపారన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని తగిన బుద్ధి చెప్పే రోజు అతి త్వరలోనే ఉందని అన్నారు.

## పక్కా గృహాలునిర్మించుకునే వాళ్ళకి నగదు వెంటనే చెల్లించాలి



**లింగసముద్రం, మే26, ప్రభాతవార్త :** మండలంలో పక్కా గృహాలు నిర్మించుకునే లబ్దిదారులకు ఉపాధి హామీ పథకం కింద వారికి రావాల్సిన 90 రోజుల దినాల సంబంధించిన నగదు వెంటనే చెల్లించాని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు టీఏలు, గృహ నిర్మాణ శాఖ వారికి తెలియజేశారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో టీఏలు, గృహ నిర్మాణ శాఖ వారితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఎక్కడెక్కడ గృహాలు నిర్మించుకుంటున్నారు, వాటన్నింటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటికి రావాల్సిన వేతనాలను చెల్లించాల్సిందిగా టీఏలకు ఆదేశించారు. మండలంలో ఫారం పనులకు సంబంధించి మంజూరైన 21 ఫారం పనులను పరిశీలించిమండల ప్రణాళికను తయారు చేసి జిల్లా గ్రామ కార్యాలయానికి వెంటనే పంపించాలని చెప్పారు. అలాగే టీఏలు ఉదయం 9గంటలకే ఉపాధి హామీ పథకం పనుల వద్దకెళ్లి కూలీల మస్టర్లను పరిశీలించి వారికి హాజరు వేయాలని అన్నారు. అలాగే వారికి రూ.300 రూపాయలు కూలి వచ్చేలా కొలతల ప్రకారం పని చేయించాలని అన్నారు. అలాగే మస్టర్లు వేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టీఏలు, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి ఎంపీడీఓ సూచన



**ఉదయగిరి, మే26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కోసం ఈకేవైసీ త్వరితగతిన చేయించుకోవాలని ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. తమ పరిధిలోని సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఈ మ్యాపింగ్ తప్పనిసరి అన్నారు. ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీలలో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు.

## ఆధార్ కేంద్రంలో ప్రజల ఇక్కట్లు



**ఉదయగిరి, మే26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సేవా కేంద్రంలో సర్వర్ మొరాయించడంతో నిత్యం ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఉదయగిరి పరిసర ప్రాంతాలకు ఈ ఒక్క ఆధార్ సర్వీస్ సెంటర్ ఉంది. కావున దీంతో సుదూర ప్రాంతాల ప్రజలు సర్వర్ పనిచేయకపోవడంతో వెను తిరిగి వెళ్లాల్సి వస్తుందంటున్నారు. అధికారులు సాంకేతిక సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు. అలాగే ఆధార్ సెంటర్‌కి వచ్చు ప్రజలు సర్వర్ పని చేస్తుందా లేదా అని గమనించి రావాల్సిందిగా ఆపరేటర్లు తెలిపారు.

## గ్రంథాలయంలో ఆటల పోటీలు



**ఉలవపాడు, మే26, ప్రభాతవార్త :** వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా సోమవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో వారికి క్యారమ్స్, చేస్ పోటీలు నిర్వహించినట్లు గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు తెలిపారు.

## మహానాడు సభలో కరోనా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి

**బిట్రగుంట మే 26 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కడపలో జరగనున్న మహానాడు సభ వల్ల కరోనా వ్యాప్తి మరింత పెరిగే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య ఆందోళన వ్యక్తం చేసారు.. తాజా నివేదికల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1,009 కొత్త కేసులు నమోదైనాయి, అందులో 430 కేసులు కేరళలో, 209 కేసులు మహారాష్ట్రలో, 104 కేసులు ఢిల్లీలో, 83 కేసులు గుజరాత్ లో నమోదయినాయి. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) కూడా హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నిబంధనలు రూపొందించి, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వివరమైన ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ప్రార్థన సమావేశాలు, పార్టీ సభలు, సామాజిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించరాదని, పెద్దలు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, ఆశ్చర్యకరంగా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వాధినేతలే మే 27 నుండి 29 వరకు కడపలో భారీ ఎత్తున మహానాడు సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఐదు లక్షల మందిని సమీకరించాలని సన్నాహాలు చేస్తున్నారు. మూడు రోజులపాటు కడప నగరం జన సందోహంతో నిండిపోతుంది. ఈ సందర్భంగా కరోనా నిబంధనలను నిర్వాహకులు ఎలా పాటిస్తారో ఎక్కడా స్పష్టత లేదు. దీనివల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతటి ప్రమాదం ఉందో మహానాడు నిర్వాహకులు ఆలోచించడం లేదు. ప్రభుత్వాధినేతలే ఇలా వ్యవహరిస్తే, సాధారణ ప్రజలకు ఎలాంటి సందేశం అందుతుందో ప్రభుత్వం గుర్తించాలి. దీన్ని అవకాశంగా తీసుకొని ఇతర పార్టీలు, సంస్థలు కూడా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తే ఏమవుతుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. మహానాడు నిర్వాహకులు, ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. మహానాడు నిర్వాహకులు, ప్రభుత్వం నిబంధనలను తప్పకుండా పాటించాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం మహానాడుకు కూడా కరోనా నిబంధనలు వర్తింపజేయాలని, ప్రజల ఆరోగ్య భద్రతను తమ ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరుతున్నాము. ఈ సందర్భంగా కరోనా వ్యాప్తి చెందకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సామాజిక దూరం పాటించేలా హాజరయ్యే వారి సంఖ్యను పరిమితం చేయాలి, వ్యక్తుల మధ్య కనీసం 6 అడుగుల దూరం ఉండేలా చూడాలి, గుంపులు ఏర్పడకుండా కూర్చునే స్థలాలను, ప్రవేశ/నిష్క్రమణ సమయాలను నిర్వహించాలి, అదేవిధంగా సభలో అందరూ తప్పనిసరిగా మాస్కులు (ప్రాధాన్యంగా ఎన్95) ధరించాలి, సభా ప్రాంగణంలో శానిటైజేషన్ స్టేషన్‌లను ఏర్పాటు చేయాలి మరియు డెలిగేట్స్ తాకే ఉపరితలాలను సానిటైజర్లతో శుభ్రపరచాలి. మహానాడు నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలను తప్పకుండా పాటించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయం లో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సిన అవసరం ఉందన్నారు.

## 80 డ్రమ్ముల చికెన్ వ్యర్థాల డ్రమ్ములు పట్టుకున్న పోలీసులు



**సంగం మే 26 ప్రభాతవార్త :** సంగం మండలంలో నిత్యం చికెన్ వ్యర్థాల రవాణా జరుగుతునే వుంది. పోలీసులు పెద్ద లారీని పట్టుకొనగా అందులో 80 డ్రమ్ములకు పైగా చికెన్ వ్యర్థాలు ఉండగా వాటిని పోలీసులు కొండ ప్రాంతంలో పంచనామా చేసి పూడ్చిపెట్టారు. సంగం మండలంలో అరవపాళెం మొదలు, వంగల్లు, దువ్వూరు,సిద్దీపురంఇలా పలు గ్రామాలలో చేపల గుంటలకు పెద్ద ఎత్తున ఇత రాష్ట్రాల నుండి చికెన్ వ్యర్థాలువస్తునే వున్నాయి. నిత్యం పోలీసులు దీనిపై వేట సాగిస్తునే వున్నారు. ఈచికెన్ వ్యర్థాలు తిన్న చేపలు తింటే క్యాన్సర్ వంటి అనారోగ్యాలు సంభవిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## ఫిర్యాదులు అందుకున్న పోలీసు అధికారులు



నెల్లూరు క్రైం మే 26 ప్రభాతవార్త : జిల్లా యస్ పి. జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం సోమవారం ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగింది. ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు జిలాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మానికి ఈ రోజు మొత్తం 100 ఫిర్యాదులు వచ్చాయి. ఉలవపాడు పరిధికి చెందిన మహిళను ఆన్లైన్లో ఒక వ్యక్తి పరిచయమై కిడ్నీ వ్యాధులకు సంబంధించి మందులను విదేశాల నుండి తెప్పించి పూర్తిగా తగ్గిస్తానని నమ్మించి నాలుగు లక్షల 90 వేల రూపాయలు తీసుకొని మందులో ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని మోసపోయానని విచారించి న్యాయం చేయాలని కోరారు. కలిగిరి పరిధికి చెందినటువంటి మహిళను కావలి టౌన్ పరిధికి చెందినటువంటి జమీర్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా కలిసి ఉండి ఇప్పుడు పెళ్లి చేసుకోమంటే చేసుకోకుండా చంపుతానని బెదిరిస్తూ ఊర్లో దుష్ప్రచారం చేస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. చిన్న బజారు పరిధికి చెందిన మహిళ, తన భర్తతో విడాకులు తీసుకుని వేరుగా ఉంటున్నట్లు, అయినా కూడా భర్త ఇంతియాజ్ వేధిస్తూ తనను, తన పిల్లలను చంపుతానని బెదిరిస్తున్నట్లు, ప్రాణహాని ఉందని రక్షించాలని కోరారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధుప్రియ, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి సిఐ 2 సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకాని గోవర్ధన్ రెడ్డికి 14 రోజుల రిమాండ్



నెల్లూరు రూరల్, మే 26, ప్రభాత వార్త : అక్రమ మైనింగ్ తరలింపు కేసులో కాకాని గోవర్ధన్ రెడ్డి గత రెండు నెలలుగా అజ్ఞాతంలో ఉన్న విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైంది. ఎట్టెలకు ఆదివారం సాయంత్రం కేరళలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. రుస్తుం మైన్స్, అట్రాసిటీ, పలు కేసుల్లో అరెస్ట్ అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డి తిరుపతి జిల్లా వెంకటగిరి కోర్టు. సోమవారం విచారణ అనంతరం వెంకటగిరి కోర్టుకు తరలించిన పోలీసులు రెండున్నర గంటల పాటు జడ్జి ఎదుట వాదనలు వినిపించిన కాకాణి గోవర్ధన్ రెడ్డికి జూన్ 9 వరకు 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. నెల్లూరు కేంద్ర కారాగారంకి ఆయన్ని తరలించారు.

## పరిష్కార వేదికలో అర్జీలు తహసిల్దార్



కొడవలూరు, మే 26, ప్రభాతవార్త : ప్రజా వేదికలో ప్రజా సమస్యలపై సోమవారం మండల ప్రజలు తహసిల్దార్ కార్యాలయంకు చేరుకుని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలన చేసి సంబంధిత అధికారులకు తెలియపరిచి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా పెన్షన్లు మంజూరు చేయాలని ప్రజలు విన్నవించారు. అనంతరం వీఆర్వోలతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమాలు పాల్గొన్న అధికారులకు పలు అంశాలపై వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగభూషణమ్మ, నిర్మల, ఏపీఎం కృష్ణవేణి, ఏఎస్ఓ గాయత్రి, మండల వీఆర్వోలు పాల్గొన్నారు.


## త్రైత సిద్ధాంత భగవద్గీతయే శ్రీకృష్ణుని నిజ బోధ

**– కులాలు అహేతుకం, మతాలు నిషేధం**



దగదర్తి, మే26, ప్రభాతవార్త : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దగదర్తి మండలంలోని మను బోలుపాడు, మారెళ్ళపాడు, ఐతం పాడు, రంగసముద్రం, సిద్ధారెడ్డిపాలెం, తిమ్మారెండ్డిపాలెం, చెన్నూరు, హరిజ నవాడ గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంధాల ప్రచారం నిర్వహించారు. దైనజ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషేధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానంను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు డి.సురమౌళి కల్పన, ప్రదీప్, అవినాశ్, సునీల్, నారాయణమ్మ, డీవీ ప్రసాద్రామయ్య, శ్రీదేవి జ్ఞానేశ్వర్మౌళిరఘురామయ్య, సమలత, కేవీ రత్నం, అన్నపూర్ణ, మోహన్ మోహిత్, లీలావతి, వెంకటేశ్వర్లు, విజయమ్మ, పవిత్ర, నరసింహ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## బుక్కాపురం పంచాయతీలో వైసీపీకి భారీ షాక్..!



వింజమూరు, మే26, ప్రభాతవార్త : వింజమూరు మండలం బుక్కాపురం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి ఆయన అనుచర వర్గం 100 కుటుంబాలతో టీడీపీలో చేరారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కాటం రమణారెడ్డి ఆయన అనుచర వర్గానికి ఎమ్మెల్యే కాకర్ల సురేషన తెలుగుదేశం కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వింజమూరు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్యలు టీడీపీలో చేరిన విషయం తెలిసిందే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పరిపాలన విధానం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌బాబు, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సేవా తత్వానికి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఇంకా కొంత మంది వైఎస్సార్‌సీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొదటి నుండి వైపీపీకి కంచుకోటగా ఉన్న వింజమూరు మండలం గత ఎన్నికల్లో టీడీపీ స్వల్ప మెజార్టీ సాధించింది. ఈ చేరికల ప్రభావం చూస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని స్తానాల్లో తిరుగులేని మెజార్టీ సాధించే అవకాశాలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మండలం, గ్రామ అభివృద్ధికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహఖ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, పాములపాటి మాల్యాద్రి, దాట్ల రమేష్ రెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దొరస్వామి నాయుడు, రాయుడు, చిలకల వెంకటరెడ్డి, ఎక్కులూరి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జనసేన సభ్యత్వ కార్డుల పంపిణీ



వింజమూరు, మే26, ప్రభాతవార్త : వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వ కార్డులను జనసేన యువ నాయకుడు గువ్వల వెంకీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు బోగినేని కాశీరావు, మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జరిపించామన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు కార్యకర్తలు ముందుండాలన్నారు. జనసేన కార్యకర్తలు అందరూ జనసైనికులు లాగా పని చేయాలని సూచించారు. పార్టీలో కష్టించి పని చేసే వారికి ఎప్పుడూ కూడా ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌కు గాయాలు



వింజమూరు, మే26, ప్రభాతవార్త : వింజమూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా పని చేస్తున్న బి.మౌనిక ప్రమాదవశాత్తు తన స్కూటీ స్కిడ్ అయి పడిపోగా గాయాలయ్యాయి. ఆమె తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో బంగ్లా సెంటర్ నందు తన స్కూటీ స్కిడ్ అయి పడిపోవడంతో మోకాలుకు రక్త గాయం కాగా ఎడమ చేయి విరిగిపోవడంతో కావలిలోని కందుకూరు హాస్పి టల్ నందు శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆమెను మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంప్



అల్లూరు,మే 26,ప్రభాతవార్త: అల్లూరు రెండవ సచివాలయం పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ ను సోమవారం కమిషనర్ ఉమామహేశ్వరరావు. డిడిఓ వరప్రసాద్ పరిశీలించారు సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఎస్టి ఆధార్ నమోదు కార్యక్రమంలో జనన ధ్రువీకరణ పత్రాలు అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు మరియు ఆరు సంవత్స రాల పైబడి 18 సంవత్సరాలు లోపు ఉన్నటువంటి ఎస్టీలకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోయినా కూడా డొమెసిల్ సర్టిఫికెట్ ద్వారా ఆధార్ కార్డు నమోదు చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి పెనుకొండయ్య. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గద్దె కొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఎంఆర్



బిట్రగుంట మే 26 ప్రభాతవార్త : బోగోలు మండలం ఏబికండ్రిక కు చెందిన మాజీ నీటి సంఘము అధ్యక్షులు గద్దె. కొండయ్య కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు డాక్టర్ . బీద. మస్తాన్ రావు సోమవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడంతో కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢసానుభూతి తెలియజేసారు. అంతకుముందు ఆయన మండల టీడీపీ కార్యాలయం లోను, బజారుసెంటరు నందు తనను కలిసిన పలువురు నాయకుల క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు తోపాటు పలువురు నేతలు ఉన్నారు.

## యోగాపై ప్రజల్లో అవగాహన పెంచాలి



కోవూరు, మే 26 ప్రభాతవార్త : యోగాపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఎంపీఈవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్, హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ పాల్గొని యోగాకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో దీనిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారంతా భాగస్వాములుగా అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వైద్యులకు సూచించారు. కోవూరు మండల సమావేశ మందిరంలో శిక్షణ పొందిన యోగా టీచర్లచే సచివాలయ ఉద్యోగులకు యోగాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేలా ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు.

## గ్రీవెన్స్‌డే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



కోవూరు, మే 26 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా చూడాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఐదు అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్జీ ఇచ్చిన ఫిర్యాదుదారునికి వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపే ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. గ్రీవెన్స్‌డేలో వచ్చిన అర్జీలకు తగు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలు నిశితంగా పరిశీలించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రమీల, ప్రసన్న, వెలుగు నుంచి సీసీ రాజశేఖర్, ఆర్అండ్‌బీ శాఖ నుంచి వర్క్ఇన్‌స్పెక్టర్, మత్స్యశాఖ నుంచి కోటేశ్వరమ్మ తదితరులు హాజరయ్యారు.

## ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం ఉపయోగకరం



కోవూరు, మే 26 ప్రభాతవార్త : ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి పుస్తక పఠనం చేయడం ద్వారా వారి మేదస్సు మరింత పదును పడుతుందని రిటైర్డ్ తహసీల్దార్ సురేంద్ర తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరాల్లో భాగంగా సోమవారం శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు నీతి కథలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రంథాలయంలో మహనీయుల చరిత్రలకు సంబంధించిన పుస్తకాలు, స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తి నాయకులకు సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, వాటి పట్ల ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సారించి వాటిని పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య, గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## హోమ్ గార్డు చొరవ.. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



కోవూరు, మే 26 ప్రభాతవార్త : కోవూరులోని పంచాయతీ ఆఫీస్ ఎదురుగా సోమవారం తెల్లవారుజామున 1.30 గంట ప్రాంతంలో ఓ ఇంట్లో ఐదు అడుగుల నాగుపాము ప్రవేశించింది. దీంతో ఇంట్లోని వారు పూర్తిస్థాయిలో భయాందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో గస్తీకి వచ్చిన హోమ్ గార్డు మోహన్ ఎంతో చాకచక్యంగా నాగుపామును కనుక్కని దానిని చంపివేసి ఆ ఇంట్లో వారిని కాపాడేలా తనవంతు చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ ఇంట్లో వారు హోమ్‌గార్డు మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌ను కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

## యోగాపై ప్రజలు దృష్టి పెట్టాలి



కోవూరు, మే 26 ప్రభాతవార్త : యోగా అనేది ఒక భిన్నమైన విధానమని, ఇది ప్రతి వ్యక్తిని మానసికంగా , శారీరకంగా దృడంగా ఉండేలా చేస్తుందని హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని హోమియో వైద్యశాలలో సోమవారం ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని యోగా ఆవశ్యకతను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, జ్యోతి, శ్రీహరి పాల్గొన్నారు.

## వావింటిపర్తి గ్రామంలో పర్యటించిన బొబ్బేపల్లి



పొదలకూరు, మే 26, ప్రభాతవార్త : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం వావింటిపర్తి గిరిజన కాలనీ నందు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సోమవారం పర్యటించారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో ఎవరైతే జనసేన వైపు మొగ్గుచూపుతున్నారో వారితో కలిసి మాట్లాడి పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఆయన చేస్తున్నటువంటి పంచాయతీల అభివృద్ధి కావచ్చు అటవీ శాఖ కావచ్చు రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కావచ్చు దేశ సరిహద్దుల్లో సైనికుల యొక్క పోరాటానికి అండగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించే విధంగా రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలని నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల గుండెలలో ఒక సముచిత స్థానాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధిలో దేశ రక్షణలో భాగస్వామ్యం అయ్యేవిధంగా యువతలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ఆయన మాట్లాడే ప్రతి మాటని అభిమానించి గౌరవించి ఆయనతో నడవాలనే ఆలోచన కలిగినటువంటి కులమత వర్గా బేధాలు లేకుండా ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి అండగా ఉండే విధంగా ఈ యొక్క గ్రామాల పర్యటనని కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా వాళ్ళ యొక్క సమస్యలను కూడా అడిగి తెలుసుకుని ఒక్కొక్కటి ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లే దానికి మా వంతు కృషి చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు ప్రసాద్ మనోజ్, వెంకటాచలం, మండల కార్యదర్శి సందూరి, శ్రీహరి, మండల నాయకులు మణి, స్థానికులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆటో డ్రైవర్ వీరంగం



ఉదయగిరి, మే 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్‌లో మద్యం మత్తులో సోమవారం ఒక ఆటో డ్రైవర్ ఉదయగిరి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్యపై ఆటో దూసుకెళ్లడంతో అతని కాలు విరిగింది. స్థానికుల ప్రచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆటోను డ్రైవర్‌ను స్టేషన్‌కు తరలించారు. గాయపడిన వెంకటయ్యను ఆసుపత్రికి తరలించారు.

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, మే 26, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి972 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 43.960 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 300 , పెన్నా డెల్టాకు 3130 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.061 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## జూన్ 3వ తేదీన సంవత్సరకాలంలో జరిగిన కావలి అభివృద్ధిని వివరిస్తాం..!

## గత 5 సంవత్సరాలలో జరిగిన విధ్వంసాన్ని తెలియచేస్తాం..!!

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



కావలి, మే26 ప్రభాతవార్త : జూన్ 3వ తేదీన కావలిలో సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని పూర్తిస్థాయిలో వివరిస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. వైసిపి పాలనలో 5 సంవత్సరాలలో జరిగిన విధ్వంసాన్ని కూడా ప్రజలముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే కావలి మున్సిపాలిటి ఎన్నికలు జరగబోతున్నాయని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. కావలిని అభివృద్ధి చేయాలని తపన పడుతున్న వారందరిని తెలుగుదేశంపార్టీలోకి చేర్చుకోవాలని అనుకున్నాము. వారి సలహాలు కూడా ఈ కావలి అభివృద్ధికోసం తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దయవల్ల కావలికి సమీపంలో ఎయిర్‌పోర్టు వస్తుందన్నారు. దగ్గరలో రామాయపట్నం పోర్టు వచ్చిందన్నారు. ఈ రోజున బిపిసియల్ కంపెని వస్తుందన్నారు. రామాయపట్నం పక్కన ఇండోసోలార్ కంపెని 24వేల కోట్లతో రాబోతుందన్నారు. 8.5 కిలోమీటర్ల పొడవున్న ఈ కావలి ట్రంకురోడ్డు వ్యాపారపరంగా విస్తరిస్తే మొట్టమొదట లబ్దిచేకూరేది మన కావలి వైశ్యవ్యాపారస్తులకేనని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 6 సంవత్సరాలుగా మున్సిపాలిటి ఎన్నికలు జరగలేదన్నారు. దీంతో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయన్నారు. త్వరలోనే కావలి మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని అందరూ సహకరించి కావలి కనకపట్నం అయ్యేందుకు పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

